క్లుప్తంగా

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత



కీర్తనలో మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న

బేల: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే జోగురామన్న పేర్కొన్నారు. మండలంలోని బెదోడ గ్రామంలో బాజీరావు బాబా పుణ్యతిథి వేడుకల్లో బుధవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక గురువు బాజీరావు బాబా చూపిన ఆధ్యాత్మిక మార్గం అలవర్చుకోవాలన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్, నాయకులు ఠాక్రే గంభీర్, సతీష్ పవార్, ప్రమోద్‌రెడ్డి, తన్వీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ వైఖరి మార్చుకోవాలి



మాట్లాడుతున్న సిర్ర దేవేందర్

ఎదులాపురం: పత్తి కొనుగోళ్ల విషయంలో సీసీఐ తన తీరు మార్చుకోవాలని లేకపోతే మార్కెట్‌యార్డు ఎదుట ఆందోళనలు చేపడుతామని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ అన్నారు. జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సీసీఐ అధికారులు తేమపేరుతో కోతలు విధిస్తూ రైతులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటివరకు దాదాపు 2 లక్షల క్వింటాళ్ల వరకు పత్తి కొనుగోళ్లు చేయాల్సి ఉండగా కేవలం 30 వేల క్వింటాళ్లు మాత్రమే చేసిందన్నారు. ముడుపులకు అమ్ముడుపోయిన సీసీఐ రైతులను తేమపేరుతో ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. చేసేదేమి లేక రైతులు ప్రైవేటులో పత్తిని విక్రయిస్తున్నారని అన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవిదాస్, కుంటాల రాములు, మెస్రం భాస్కర్, పట్టణ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు



బోథ్: మండలంలోని నిగిని గ్రామ పంచాయతీ పరిధిలోని కైలాస్ టెకిడి సర్వదేశ్వర శివాలయం వద్ద సామూహిక జనకల్యాణార్థం కార్యక్రమంలో భాగంగా లింబాజీ మహారాజ్ ఆధ్వర్యంలో బుధవారం పూజలు చేశారు. రుద్రాభిషేకం, హారతి, మండలపూజ, కలశ స్థాపన, హోమం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ఇచ్చోడ: ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని మహిళా సాధికారిత కేంద్రం కోఆర్డినేటర్ యశోద అన్నారు. అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో వివేకానంద, అవంతి, రాజరాజేశ్వర కళాశాలల విద్యార్థినులకు బుధవారం చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల కోసం చట్టాలు ఉన్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిబ్బంది లావణ్య, నాగమణి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

8న అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం

ఇచ్చోడ: మండల కేంద్రంలో ఈనెల 8న అయ్యప్ప ఆలయం వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయకమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం అయ్యప్పకు అభిషేకం, హోమం కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం ప్రధాన వీధులగుండా ఆయ్యప్ప ఉత్సవ విగ్రహంతో శోభాయాత్ర ఉంటుందని తెలిపారు. మధ్యాహ్నం అన్నదానం, రాత్రి 8 గంటలకు ఆలయ ఆవరణలో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

నేడు పత్తి కొనుగోళ్లు లేవు

బేల: మండల కేంద్రంలోని సబ్ మార్కెట్‌యార్డులో గురువారం వర్ష సూచన కారణంగా సీసీఐ, ప్రైవేటు పత్తి కొనుగోళ్లు ఉండవని జైనథ్ మార్కెట్ కమిటీ కార్యదర్శి కాంబ్లే మధుకర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయాన్ని రైతులు గమనించాలని కోరారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి

ఆదిలాబాద్‌రూరల్: జిల్లావ్యాప్తంగా బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాల వద్ద సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మావల మండలంలోని బట్టిసావర్‌గాం శివారు కుమరం భీంగూడలో అంబేద్కర్, బీడీ శర్మ వర్ధంతిని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) ఆధ్వర్యంలో నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు గోడం గణేశ్, ప్రచార కార్యదర్శి వెట్టి మనోజ్ మాట్లాడుతూ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, బీడీ శర్మ కలెక్టర్‌గా ఆదివాసీ, దళిత బహుజనుల పీడిత వర్గాల కోసం నిరంతరం పాటుపడ్డారన్నారు. ఆదివాసీ నాయకులు వెడ్మ ముకుంద్, దుర్వ రాజారాం, గోవింద్‌రావ్, గంభీర్ పాల్గొన్నారు.

టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్యాల మనోజ్, మోతే బారికరావు, నక్క రాందాస్, ప్రసన్నకుమార్, నరసింహులు పాల్గొన్నారు.

మాలీ మహా సంఘం ఆధ్వర్యంలో..

అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పేట్కులే ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న శేండే, మాలీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ అంబేకర్, ఆదిలాబాద్ పట్టణ అధ్యక్షుడు శీను ఆచారి పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండలకేంద్రంలో మాల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అధ్యక్షుడు బత్తుల ఉశన్న, నాయకులు బొజ్జ రవి, శాంతపూర్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

బోథ్: మండలకేంద్రంతోపాటు, సొనాలలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తాంసి: తాంసిలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాల వేశారు. సర్పంచ్ కృష్ణ, గ్రామపెద్దలు , యువజన సంఘం సభ్యులు ఉన్నారు.



కైలాస్‌నగర్: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఇంద్రవెల్లి: మండలకేంద్రంలోని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. బీజేపీ పార్టీ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ వర్ధంతిలో కార్యకర్తలు పాల్గొన్నారు. అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్, జెడ్పీటీసీ ఆర్క పుష్పలత, రాజలింగు, దిలీప్‌మోరే ఉన్నారు.

బేల: మండలకేంద్రంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కృష్ణపెల్లి అంకుష్ ఉన్నారు.

తలమడుగు: మండల కేంద్రంలోని మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బ్లూభీమ్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. మాల సంక్షేమ సంఘ అధ్యక్షుడు దేవన్న, బ్లూ బీమ్ యూత్ అధ్యక్షుడు ప్రేమేందర్, వీడీసీ అధ్యక్షుడు అసంరావి, బాపన్న, కేశవ్, గంగాధర్ పాల్గొన్నారు.

నార్నూర్: మండల కేంద్రంలోని అంబేద్కర్‌చౌక్ వద్ద ఆయన విగ్రహానికి మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు లోఖండే చంద్రశేఖర్, ఎంపీటీసీ పరమేశ్వర్ పూలమాల వేశారు.

జైనథ్: జైనథ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం, మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ దుమాల దేవన్న పాల్గొన్నారు.

నేరడిగొండ: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఎంఈవో భూమారెడ్డి, గ్రామాల సర్పంచులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కైలాస్‌నగర్: బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం సాధ్యమైందని కాంగ్రెస్ నాయకుడు బాలూరి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రజాసేవ భవన్‌లో అంబేద్కర్ చిత్రపటం వద్ద నాయకులు నివాళులర్పించారు. శ్రీధర్, భూమారెడ్డి, రవి, రూపేష్‌రెడ్డి, మన్సూర్ పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్‌తోపాటు దంతన్‌పెల్లి, హస్నాపూర్, ఆయా గ్రామాల్లో అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేశారు. నాయకులు వాగ్మారే జగ్జీవన్, ప్రజ్ఞశీల్, స్వామి ఉన్నారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ జైవంత్‌రావు, ఎంపీడీవో తిరుమల, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్, లింగోజితాండ సర్పంచ్ హరినాయక్, ఏపీవో రజనీకాంత్ పాల్గొన్నారు.

గుడిహత్నూర్: స్థానిక బస్టాండ్ సమీపంలో అంబేదర్ విగ్రహానికి అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్, భీం టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. మాజీ జెడ్పీటీసీ మాధవ్ మస్కే, సంఘ నాయకుడు బుద్దె కిషన్, మాజీ ఉప సర్పంచ్ ససానే సిదార్థ్, మాధవ్ ససానే తదితరులు పాల్గొన్నారు.



బేలలో..



గుడిహత్నూర్: నివాళులర్పిస్తున్న నాయకులు



ఆదిలాబాద్‌రూరల్: దళిత సంఘం ఆధ్వర్యంలో..



ఉట్నూర్‌రూరల్: నివాళులర్పిస్తున్న నాయకులు



నేరడిగొండ మండలం వడూర్ గ్రామంలో..



ఇంద్రవెల్లి: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



బోథ్‌లో..



ఆదిలాబాద్‌రూరల్: తుడుందెబ్బ ఆధ్వర్యంలో..



తాంసిలో నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



జైనథ్: నివాళులర్పిస్తున్న నాయకులు



నార్నూర్: నివాళులర్పిస్తున్న దళిత నాయకులు



తలమడుగులో..



ఇచ్చోడ: నివాళులర్పిస్తున్న నాయకులు

విద్యార్థుల సామర్థ్యాలు పెంచేలా బోధన

గుడిహత్నూర్: విద్యార్థుల కనీస సామర్థ్యాలు పెంచేలా బోధన సాగాలని డీఈవో ప్రణీత అన్నారు. మండలంలోని సీతాగొంది జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను బుధవారం ఆమె సందర్శించారు. అనంతరం స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన «ఉన్నతి»కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న కార్యాచరణను వివరించారు. తెలుగు సబ్జెక్టుపై బోధిస్తున్న తీరు విద్యార్థుల హాజరు, వారి సామర్థ్యాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షలంటే భయం పోగొట్టి ఉత్తీర్ణులయ్యేలా ప్రణాళిక రూపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఏఎంవో శ్రీకాంత్‌గౌడ్, సీపీడీ సెల్ ప్రతాప్, ఎంఈవో ఉదయ్‌రావ్ ఉన్నారు.

12 నుంచి తపాలా ఉద్యోగుల సమ్మె

ఆదిలాబాద్: ఈనెల 12 నుంచి నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి జాదవ్ కిరణ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో పో స్టల్ ఉద్యోగ సంఘాల నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్రం తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఇందులో భాగంగానే నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చామన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, రమేశ్, గోదావరి, శ్వేత, విజయ్ తదితరులున్నారు.

సీఎం ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ నేతలు

కైలాస్‌నగర్: ముఖ్యమంత్రిగా ఏ.రేవంత్‌రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న కృతజ్ఞత సభకు జిల్లా కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లనున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన కంది శ్రీనివాసరెడ్డి, ఆడె గజేందర్‌తోపాటు పార్టీకి సంబంధించిన నాయకులు ప్రత్యేక వాహనాల్లో వెళ్లనున్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

లక్ష్మణచాంద: మండలంలోని మాచాపూర్‌లో బుధవారం విద్యుత్‌షాక్‌తో గేదె మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి.. మేకల ఆశన్నకు చెందిన గేదె ఉదయం మేత కోసం బయటకు వెళ్లింది. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.



దెబ్బతిన్న కందిని చూపుతున్న రైతు



కంది పంటకు సోకుతున్న పురుగు

వర్షాలకు దెబ్బతిన్న పంటలు

తాంసి: తుపాను కారణంగా తాంసి, భీంపూర్ మండలాల్లో కురిసిన వర్షాలకు పత్తి, కంది పంటలు దెబ్బతిన్నాయి. వానాకాలంలో సాగుచేసిన పంటల దిగుబడిపై ఆశలు పెట్టుకున్న రైతులకు వర్షాలు దెబ్బతీశాయి. పత్తి తడిసిపోయి నల్లగా మారింది. పూత, కాత దశలో ఉన్న కందికి పురుగు ఉధృతితోపాటు తెగులు సోకాయి. పంటల దిగుబడిపై అన్నదాతలు దిగాలు చెందుతున్నారు.

రూ.లక్ష సాయం కొనసాగేనా..?

- గత ప్రభుత్వంలో బీసీ, మైనార్టీ శాఖల ద్వారా పంపిణీ
- ఎన్నికల కోడ్‌తో నిలిచిన ప్రక్రియ
- ఎంపికైన లబ్ధిదారుల్లో ఆందోళన

ఆదిలాబాద్‌రూరల్: 2023–24 ఆర్థిక సంవత్సరంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు కుల వృత్తుల వారికి ఆర్థికంగా అండగా ఉండేందుకు బీసీ సంక్షేమ శాఖ ద్వారా వంద శాతం సబ్సిడీపై రూ.లక్ష ఆర్థిక సాయం అందజేయాలని నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఎంపికైన లబ్ధిదారులకు రెండు విడతల్లో చెక్కులు పంపిణీ చేశారు. జిల్లాలో 18 మండలాలు ఉండగా 1,100 మందికి పంపిణీ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. అలాగే మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా సైతం 2022–23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆగస్టులో 222 మంది లబ్ధిదారులకు రూ.లక్ష చొప్పున ఆర్థిక చేయూత అందజేశారు. మరో 100 మందికి ఆర్థిక సాయం నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఆ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఈ లోగా ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో వాటికి సంబంధించి నిధులు మంజూరు కాలేదు.

ముందుకు సాగేనా..

గత ప్రభుత్వం నాయీబ్రాహ్మణ, రజక, సాగర ఉప్పర, కుమ్మరి, కమ్మరి, కంచారి, వడ్ల, క్రిష్ణ బలిజ పూసల, మేదర, వడ్డెర, ఆరె కటిక, మేర, ఎంబీసీ 15 కుల వృత్తుల వారికి రూ.లక్ష ఆర్థిక సాయం అందజేసేందుకు నిర్ణయించింది. ఇందుకోసం జిల్లాలో 12వేలకుపైగా దరఖాస్తు చేసుకోగా 7,160 మంది అర్హులుగా గుర్తించారు. వీరిలో మొదటి విడతలో 600 మందికి, రెండో విడతలో 500 మందికి ఆర్థిక చేయూత అందజేశారు. మరో 6,060 మందికి అందివాల్సిన సాయం పెండింగ్‌లో ఉంది. ప్రస్తుతం నూతనంగా ఏర్పాటు కానున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగిస్తుందా.. లేదా అని ఎంపికైన పలువురు లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



బీసీ సంక్షేమ శాఖ కార్యాలయం

పంపిణీలో జాప్యం కారణంగానేనా..?

రూ.లక్ష ఆర్థిక సాయం మంజూరైందని ఆనందంలో ఉన్న కుల వృత్తుల వారికి ఆ లోగా ఎన్నికల కోడ్‌తో వాటి పంపిణీకి బ్రేక్ పడింది. బీసీ సంక్షేమ శాఖ ద్వారా ఉట్నూర్, ఇంద్రవెల్లి, సిరికొండ మండలాలకు చెందిన ఎంపికైన పలువురు లబ్ధిదారులకు రూ.లక్ష ఆర్థిక సాయం మంజూరైనప్పటికీ కోడ్ రావడంతో వాటి పంపిణీ నిలిపివేశారు. ప్రస్తుతం కొత్త ప్రభుత్వంలో వాటిని పంపిణీ చేస్తారో లేదోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఎన్‌క్వాస్‌తో మెరుగైన వసతులు

- అంకోలి పీహెచ్‌సీ పరిధిలో ఇప్పటికే మూడు ఎంపిక
- 15న వాఘాపూర్ సబ్‌సెంటర్ సందర్శించనున్న బృందం సభ్యులు



ఆదిలాబాద్‌రూరల్: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలని ప్రభుత్వాలు పలు కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగానే కేంద్రం ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రవేశపెట్టింది. దీనిద్వారా ఇప్పటికే పీహెచ్‌సీలు, సబ్ సెంటర్‌లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిస్తున్నారు. దీంతోపాటు నేషనల్ క్వాలిటీ అసురెన్స్ స్టాండర్డ్ (ఎన్‌క్వాస్) పథకాన్ని తీసుకువచ్చింది. ఈ పథకం ద్వారా పీహెచ్‌సీ, సబ్‌సెంటర్‌లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు రోగులకు అవసరమైన మాత్రలు అందుబాటులో ఉంచడం వంటి వాటిని సమకూరుస్తారు.

ఇప్పటికే మూడు ఆరోగ్య కేంద్రాలు ఎంపిక

ఆదిలాబాద్ ఉమ్మడి మండలంలోని అంకోలి పీహెచ్‌సీ పరిధిలో 13 ఆరోగ్య సబ్‌సెంటర్లు ఉండగా, మావల మండలంలో నాలుగు, ఆదిలాబాద్ రూరల్ మండలంలో 9 ఆరోగ్య సబ్‌సెంటర్లు ఉన్నాయి. వీటిలో అంకోలి పీహెచ్‌సీ, యాపల్‌గూడ, మావల సబ్‌సెంటర్‌ను ఎన్‌క్వాస్ పథకం కింద ఎంపిక చేశారు. దీని ద్వారా మౌలిక వసతుల కల్పన కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరయ్యాయి.

15న వాఘాపూర్ సబ్‌సెంటర్ సందర్శన

ఈనెల 15న మావల మండలం వాఘాపూర్ సబ్‌సెంటర్‌ను ఎన్‌క్వాస్ బృందం సందర్శించి ఈ పథకం కింద ఎంపికచేసే అవకాశం ఉంది. ఇప్పటికే అక్కడ ఉన్న వసతులు, అందుబాటులో ఉండాల్సిన పరికరాలు సమకూర్చుకోవాలని మండల వైద్యులు సబ్‌సెంటర్ సిబ్బందికి సూచించారు. బృందం సందర్శన అనంతరం పలు సూచనలు, సలహాలు చేస్తారు. ఈ పథకం కింద సబ్‌సెంటర్ ఎంపికైతే ప్రాథమిక ఆరోగ్య కేంద్రమైతే రూ.5 లక్షలు, సబ్‌సెంటర్‌కైతే రూ.3 లక్షలు మంజూరు చేయనున్నారు. వీటిద్వారా వారికి కావల్సిన మౌలిక వసతులతోపాటు మాత్రలు కొనుగోలు చేసుకునే అవకాశం ఉంటుంది.

సేవలు ఇలా..

కేంద్ర ప్రభుత్వం ఎన్‌క్వాస్ పథకం కింద గుర్తిస్తే ప్రత్యేక నిధులు మంజూరు చేయనుంది. అందులో భాగంగానే ఏఎంసీ కేర్, యోగా శిక్షణ ఇవ్వడం, సబ్‌సెంటర్ పరిధిలోని గ్రామాల్లో ప్రతీ శనివారం వైద్యశిబిరాలు, వృద్ధులకు ఓపీడీ నిర్వహించి వైద్య పరీక్షలు చేయడం, పిల్లలు, గర్భిణులు, బాలింతలకు టీకాలు వేయడం, 30 ఏళ్ల వయస్సుపైబడిన వారికి బీపీ, షుగర్ తదితర వైద్యపరీక్షలు చేయడం తదితర కార్యక్రమాలు చేస్తారు.

ఎంపికైతే ప్రత్యేక నిధులు

అంకోలి పీహెచ్‌సీతోపాటు యాపల్‌గూడ, మావల సబ్‌సెంటర్‌ను ఇప్పటికే ఎన్‌కాస్ కింద ఎంపికచేశారు. మరో సబ్‌సెంటర్ ఎంపిక కోసం ఈనెల 15న ఎన్‌క్వాస్ బృందం సందర్శించనున్నారు. ఈ పథకం కింద ఎంపికైన సబ్‌సెంటర్‌కు ప్రత్యేక నిధులు మంజూరవుతాయి.

– డాక్టర్ సర్ఫరాజ్, మెడికల్ ఆఫీసర్, ఆదిలాబాద్ రూరల్

డీ-28 కాలువ మరమ్మతులు చేపట్టాలి



దెబ్బతిన్న కాలువను చూపుతున్న రైతులు

ఖానాపూర్: మండలంలోని సింగాపూర్, రాజూరా, బావాపూర్(ఆర్) గ్రామాల్లోని రైతుల చేన్లకు సాగు నీరు అందించే డీ-28 కాలువకు మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు. బుధవారం దెబ్బతిన్న కాలువను రైతులు పరిశీలించి మాట్లాడారు. భారీ వర్షాలతో కాలువకు మూడు చోట్ల భారీ గండ్లు ఏర్పడినా అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు వాపోయారు. దీంతో కాలువ పరిధిలోని ఆయకట్టుకు సాగునీరు అందక ఇబ్బంది పడుతున్నామని రైతులు పేర్కొన్నారు. కార్యక్రమంలోరైతులు రాజు, సత్యనారాయణ, రవి, లింగన్న, శ్రీనివాస్, రాములు, మల్లేశ్, నరేశ్, నర్సయ్య, తదితరులున్నారు.